ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేస్తామనీ, రేపు మొదటి విడతగా లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. రాష్ట్రంలో ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టులను ఈఏడాది చివరి నాటికి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు
3. రాష్టంలో డిఎస్సీ ఆన్ లైన్ పరీక్షలు రేపటినుంచి ప్రారంభం అవుతాయి.
4. తెలంగాణలోని పలు జిల్లాల్లో వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

సిఎం టి పి సిసి

రాష్ట్రంలో రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఈరోజు పిసిసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లక్ష రూపాయల వరకు మాఫీని రేపు అమలు చేయనున్నట్లు రుణమాఫీ సొమ్ము రేపు సాయంత్రం కల్లా లబ్ధిదారుల ఖాతాల్లో జమఅవుతుందని వివరించారు. ఈ నెలాఖరు కల్లా లక్షన్నర రూపాయల రుణమాఫీని అమలు చేసి ఆగస్టు మొదటి వారంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేపట్టనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం గత ఏడు నెలల్లో ప్రజా సంక్షేమం కోసం ముప్పైవేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని వివరించారు. ఈ సమావేశంలో ఉప

ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్ సీ లు తదితరులు పాల్గొన్నారు.
డెస్క్

PONGULETI

రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసే విప్లవాత్మక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుసాధ్యం చేసారనీ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని అన్నారు. ఆగస్టు 15 లోగా రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. ఒక సెల ముందే హామీని సెరవేర్చామని అన్నారు
DESK

సంబరాలు

రేపు అన్ని గ్రామాల్లో రుణమాఫీ సంబరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ కూడళ్ళనుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు సంబరాల్లో పాల్గొనాలని సూచించారు.
డెస్క్

వెంకయ్యనాయుడు

రుణమాఫీ మార్గదర్శకాల జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో ఉత్తర్వులు, పరిపాలనా సమాచారం ఉండాలని తాము ఎప్పటినుండో చెపుతున్నామని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలు ఇక నుంచి ఉత్తర్వులన్ని పూర్తిగా తెలుగులోనే అందించగలవని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రుణమాఫీ ఉత్తర్వులు

తెలుగులో ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేసిన వెంకయ్యనాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. .      **డెస్క్**

DSC

తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు ఉద్దేశించిన డిఎస్సీ ఆన్ లైన్ పరీక్ష రేపు ప్రారంభమవుతుంది. 11 వేల 662 పోస్టులకు గానూ రెండు లక్షల 79 వేల దరఖాస్తులు దాఖలయ్యాయి. నిన్నటి సాయంత్రం వరకు 2 లక్షల 40 వేల 727 మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. ఉదయం సెషన్ లో తెలుగుమీడియంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం నుంచి  హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, కన్నడ, తెలుగు మాధ్యమాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కు టీచర్ పోస్టుల పరీక్ష జరుగుతుంది. ఈనెల  19వ తేదీన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టుల పరీక్ష  ఉదయం, మధ్యాహ్నం జరుగుతుంది. ఆగస్ట్ 5వ తేదీన ఫిజికల్ ఎడ్యకేషన్  స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు,  హిందీ భాషా పండిట్ పోస్టుల పరీక్షలతో డిఎస్సీ పరీక్షలు ముగుస్తాయి.  ఈ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ 50 కి పైగా కేంద్రాలను ఏర్పాటు చేసింది.      DESK

ఉత్తం

రాష్ట్ర బడ్జెట్ లో నీటి పారుదల శాఖకు 28వేల కోట్ల రూపాయలు కేటాయించాలని
నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మొత్తం నిధుల్లో సగభాగం గత ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పుల వడ్డీకే పోతుందని మరో 8వేల కోట్ల రూపాయలు కొత్త ప్రాజెక్టుల పనలకు అవసరమని ఆయన వివరించారు. ఈరోజు ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 6 లక్షల 50వేల ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకువస్తామన్నారు. ఈ సంవత్సరాంతంలోగా ముఖ్యమైన ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నెట్టంపాడు ప్రాజెక్టులపై ఉత్తమ్ కుమార్ రెడ్డ అధికారులతో చర్చించారు. బీమా, నారాయణ్ పేట్, కొండగల్

ప్రాజెక్టుల పనులను కాంట్రాక్టర్లు సకాలంలో చేస్తున్నదీ, లేనిదీ కూడా మంత్రి విచారించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారెజీల తాజా పరిస్థితిపై కూడా మంత్రి చర్చించారు. డెస్క్

BHTTI- SINGARENI

ఒడిషాలో నాలుగు నెలల క్రితం సింగరేణి కాలరీస్ కేటాయించిన నైనీ బొగ్గు బ్లాకు త్రవ్వకాలను నాలుగు నెలల్లో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. నైనీ బొగ్గు గని అంశంపై విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థ అధికారులతో ఉపముఖ్యమంత్రి ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. నైనీ బొగ్గు గని తవ్వకాలు ప్రారంభించడానికి ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జే రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన మద్దతిచ్చారని కూడా ఆయన తెలిపారు. ఈ బొగ్గు గనులు ఉన్న జలపాడ నుంచి చండీపాడ వరకు రహదారిని విస్తరించేపనులను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖను ఆయన కోరారు. నైనీ బొగ్గు గనులను అనుసంధానిస్తూ హై టెన్షన్ లైన్లను నిర్మించాలని కూడా ఇంధన శాఖ అధికారులను భట్టి విక్రమార్క కోరారు. కాగా.. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. DESK

MUHARRAM

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఈరోజు మొహరం పాటించారు. సంప్రదాయబద్ధ తాజియా ప్రదర్శనలు నిర్వహించారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలలో ఈరోజు తాజియా ప్రదర్శనలు, ప్రత్యేక ప్రార్ధనా సమావేశాలు జరిగాయి. ఇందుకోసం గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. బీబీకా ఆలం వద్ద భారీ ప్రదర్శన చేపట్టారు. ఇది ఈ సాయంత్రం ఏడు గంటలకు చాదర్ ఘాట్ వద్ద ముగియనుంది. సికింద్రాబాద్ రాణిగంజ్ సమీపంలోని హుస్సేన్

సాగర్ ఒడ్డునగల కర్బాలా మైదాన్ లో ఆలం యాత్రను నిర్వహించారు.   మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణ త్యాగాన్ని పురస్కరించుకుని ఈ దినం పాటిస్తారు. కరుణ, సమానత్వం, ధర్మం, న్యాయం కోసం ఆయన కర్బాల లో చేసిన త్యాగానికి గుర్తింపుగా మొహరం పాటిస్తారు.                                    DESK

ఏకాదశి

ఈరోజు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తెల్లవారు జాము నుంచి భక్తులు దేవాలయాలకు పోటెత్తారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చనను నిర్వహించారు. వేములవాడలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఒక సందేశంలో ఆకాంక్షించారు.     డెస్క్

WEATHER

బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడింది. ఈనెల 19 వ తేదీ లోగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం వుందని వాతావారణ శాఖ తెలిపింది. రాగల మూడు నాలుగు రోజుల్లో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం వుంది. ఈదురు గాలులతో చెట్లు , విద్యుత్ స్తంబాలు విరిగి పడటం, విద్యుత్ సరఫరా స్తంబించిపోవడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, మొదలైన పరిస్థితుల నేపధ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, అప్రమత్తంగా వుండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.                                    DESK

GHMC

హైదరాబాద్ నగరంలో వర్షపు నీటి సమస్యను పరిష్కరించేందుకు అత్యవసర బృందాలు సంసిద్ధంగా వున్నాయి. రోడ్లపై ట్రాఫిక్ జాం లు ఏర్పడ్డానికి కారణమవుతున్న నీటి నిల్వలను వెంటనే తొలగించేందుకు  క్షేత్ర స్థాయి బృందాలు కృషి చేయాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో నీటిని తోడి పారవేసే వాహనాలను నిలిపివుంచారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 204 వర్షాకాల అత్యవసర బృందాలను, 238 ఇతర బృందాలను మోహరించారు. దీనికి అదనంగా 29 సిఆర్ఎంపి, 30 ఈవిడిఎంలు కూడా పనిచేస్తున్నాయి. DESK

CM DOGS

హైదరాబాద్ జవహర్ నగర్ లో వీధి కుక్కల దాడిలో రెండేళ్ళ బాలుడు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.  భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబరు లేదా కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. పశు వైద్యులు, స్వచ్ఛంధ సంస్థలు, బ్లూ క్రాస్ వంటి సంస్థల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదిలా ఉండగా జగిత్యాల జిల్లాలో ఇలాంటి మరో ఘటన చోటు చేసుకుంది. మంగేలా గ్రామంలో వీధి కుక్కల దాడిలో  ఏడేళ్ళ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. DESK

ప్రొఫెసర్

వైద్య విద్యా డైరెక్టర్ పరిపాలనా నియంత్రణలో వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు ఎనిమిది కొత్త వైద్య కళాశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో  కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు 872 మంది కొత్త ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ల ప్రొపెసర్ల నియామకానికి ప్రభుత్వం

అనుమతి ఇచ్చింది. ఈ కాలేజీల్లో జోగులాంబ గద్వాల, నారాయణ పేట్, ములుగు, నర్సంపేట్, మెదక్, యాదాద్రి భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ కళాశాలలున్నాయి. డెస్క్

TESCO

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టెస్కో రూ.9.50 కోట్ల విలువైన బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ఇచ్చిందని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎడి మిట్ట కోల సాగర్ తెలిపారు. సంక్షేమ శాఖలకు సంబంధించి అవసరమైన బట్ట ఉత్పత్తి కోసం సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు 18 లక్షల మీటర్లు ఆర్డర్లు వచ్చాయని చెప్పారు. ఇందులో సిరిసిల్ల మరమగ్గాలపై 13 లక్షల షర్టింగ్ బట్ట, టెక్స్టైల్ పార్కులో 5 లక్షల మీటర్ల షూటింగ్ బట్ట ఉత్పత్తి ఆర్డర్లు వచ్చాయన్నారు. షర్టింగ్ కు సంబంధించి రూ.41.50 పైసలు, సూటింగ్ కు సంబంధించి రూ.88 వరకు లభించనుందన్నారు.. రెండు నెలలపాటు సాంచాలకు, నేత కార్మికులకు పని ఉంటుందని తెలిపారు. **-PTC, Rajanna siricilla**



**BHATTI – SINGARENI:**

Deputy Chief Minister and Energy Minister Mallu Bhatti Vikramarka today directed officials to take steps to start the Naini Coal Block allotted to Singareni Colleries Company Limited in Odissa within four months. The Deputy Chief Minister held a review meeting with senior officials of energy department and Singareni on the issue of Naini Coal Block. He said that since Odissa Chief Minister Mohan Charan Majhi had issued the Telangana Government of all possible support to start the Naini Coal Block, officials should take initiative to get all the required clearances and permissions and start the operations at the earliest.